

## హంసలదీవి సాగర తీరంలో వీక్షకులు సందడి

కోడూరు మేజర్ న్యూస్ : హంసలదీవి సాగర తీరంలో పర్యాటకులు సందడి చేశారు. కార్తీక మాసం కావడంతో పుణ్య స్నానాలు ఆచరించే వారు, సుదూర ప్రాంతాల నుండి విహారయాత్రకు విచ్చేసే వారు పెద్ద సంఖ్యలో సముద్ర తీరంలో సందడిగా కనిపించారు. సాగర సంగమాన్ని వీక్షించి బీచ్‌లో సరదాగా స్నానాలు చేసారు. స్థానిక మెరైన్, పోలీస్, సిబ్బంది సందర్శకులకు స్నానాలు ఆచరించే వారికి సముద్రపు లోతు అల్లు ప్రవాహం పట్ల అప్రమత్తత ప్రమాదాల గురించి వివరిస్తూ భద్రత చర్యలు నిర్వహించారు.


నేటి దినపత్రిక 18వ వసంతంలోకి
# సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
సోమవారం 25 నవంబర్ 2024
పేజీలు 8


# ఇప్పుడు ఒరిగిందేమిటి?

## నిరాశ మిగిల్చిన ఉచిత ఇసుక పథకం

### దళారులకు దగ్గరగా సామాన్యులకు దూరంగా ఉచిత ఇసుక

### వందలాది ట్రాక్టర్లతో దళారులు ఇసుక రవాణా

**కంచికచర్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాల్లో ఉచిత ఇసుక ఎంతో ప్రధానమైనదని చెప్పాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు ఇసుకను ఉచితంగా అందజేయాలనే ఆలోచనతో మంచి నిర్ణయం తీసుకున్నప్పటికీ అది సామాన్య ప్రజలకు అందడం లేదని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సామాన్యుడికి ఇసుక అందని ద్రాక్షలా మారింది. ఇసుక విధానంలో గత ప్రభుత్వానికి ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి వ్యత్యాసం ఏమీ లేదని వాదాలను వినిపిస్తున్నాయి. దీనికి నిదర్శనం ఇసుక ర్యాంపులో ఒక ట్రాక్టర్‌కు రూ.500లు వసూలు చేయగా అది ప్రజలకు చేరేసరికి 2500 నుండి 3000 వరకు ధర పలుకుంతుంది. వందల ట్రాక్టర్లతో దళారులు ఇసుక రవాణా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదాయానికి గండి పడటంతో పాటు ప్రజలకు మిగతా 2లో



**గమనిక :** ఈ ఇసుకను తరలించే క్రమంలో అనుమతులు లేని చాలా ట్రాక్టర్లును రోడ్ పైకి తెచ్చి డ్రైవింగ్ లైసెన్స్ లేని మైనర్ లతో నడిపిస్తున్నారు.ఈ క్రమంలో రోడ్‌పై పోటా పోటీగా ట్రాక్టర్లు నడుపుతూ ప్రమాదలకు గురి చేసే విధంగా ఉన్నాయని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. వీటిపై కూడా అధికారులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.



# తృటిలో...

## తప్పిన పెను ప్రమాదం

### కరకట్టపై కృష్ణా నదిలోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

వివరాలు 2లో



## రీయింబర్స్ మెంట్ సమస్యలకు సంబంధించి హాల్ టిక్కెట్లు నిరాకరించొద్దు

### కృష్ణాజిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ

మచిలీపట్నం మేజర్ న్యూస్ : ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యలకు సంబంధించి ఏ విద్యార్థికి హాల్ టిక్కెట్లు నిరాకరించ కూడదని లేదా తరగతులు, ప్రాక్టికల్స్ మొదలైన వాటికి దూరంగా ఉంచకూడదని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఫీజు రీయింబర్స్ మెంట్ సమస్యలకు సంబంధించి కొన్ని కళాశాలల • 2లో..



## బందరును స్పోర్ట్స్ హబ్‌గా మార్చాలన్నదే నా ధ్యేయం

### బీసీసీఐ సహకారంతో బందరులో స్టేడియం నిర్మిస్తాం

### యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందేలా అడుగులు వేస్తున్నామన్న మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నియోజకవర్గాన్ని క్రీడలకు కేంద్రంగా మార్చి చూపిస్తానని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం నోబుల్ కాలేజీ మైదానంలో నిర్వహిస్తున్న ఎన్ సి సి,క్రికెట్ టోర్నీకి ముఖ్య అతిథిగా విచ్చేశారు. క్రీడకా సరదాగ ముచ్చటించారు. బ్యాటింగ్ చేసి అలరించారు. మచిలీపట్నం యువత అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో మచిలీపట్నంలో మరిన్ని వసతులతో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలని లక్ష్యం పెట్టుకున్నట్లు తెలిపారు. బీసీసీఐ, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మిగతా 2లో...



### ధాన్యం కొనుగోలులో పూర్తిస్థాయిలో..

# సహకరించండి

### ఎమ్మెల్యే కుమార్ రాజా

**పామర్రు నవంబర్ 24 మేజర్ న్యూస్ :** అధికారులు అప్రమత్తంగా ఉండి ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు పూర్తిస్థాయిలో సహకరించాలని పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా విజ్ఞప్తి చేశారు. పామర్రు నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాల్లో ఇప్పటికే రైతులు ధాన్యం రాశులను రోడ్ల పక్కన ఉంచి నిరీక్షణ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సంచులు అందించడంలోను, రవాణా వాహనాన్ని ఏర్పాటు చేయడంలోనూ అధికారులు పూర్తిస్థాయిలో సహకరించక పోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2

(మొదటిపేజీ తరువాయి)



## తృటిలో... తప్పిన పెను ప్రమాదం

### కరకట్టపై కృష్ణా నదిలోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

**పామర్రు నవంబర్ 24 మేజర్ న్యూస్ :** తోట్లవల్లూరు మండలం ఐలూరు వద్ద కృష్ణానది కరకట్టపై తృటిలో పెను ప్రమాదం తప్పింది. అవనిగడ్డ డిపోకు చెందిన సూపర్ లగ్జరీ ఆర్టీసీ బస్సు అవనిగడ్డ నుండి విజయవాడ వైపు కృష్ణానది కరకట్ట పై వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఐలూరు–ఐనపూరు గ్రామాల నడుమ అదుపుతప్పి బస్సు కృష్ణా నదిలోకి దూసుకు వెళ్లింది. దాదాపు 15 అడుగుల మేర దిగువకు బస్సు దూసుకు వెళ్ళింది. అయితే నీటి స్థాయి తక్కువగా ఉండటంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాద సమయంలో బస్సులో 35 మంది ప్రయాణికులు ఉన్నారు. వారంతా సురక్షితంగా బయటపడ్డారు. రోడ్డు గుంతలమయంగా ఉండటంతో ఈ ప్రమాదం సంభవించినట్లు పోలీసులు గుర్తించారు. తోట్ల వల్లూరు ఎస్సై ఎం. అర్జున్ రాజు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### ధాన్యం కొనుగోలులో పూర్తిస్థాయిలో..

## సహకరించండి

ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు డిఆర్ఓ, డిఎస్ఓ, ఆర్డిఓ, స్థానిక అధికారులు సమన్వయంతో రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతులు కూడా ఎటువంటి ఇబ్బంది ఎదురైన తనకు సమాచారం అందించాలని వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ధాన్యం మిల్లులకు కేటాయింపు, సంచులు అందజేయడం, అలాగే నగదు 48 గంటల్లో రైతులకు ఖాతాలో జమ చేయడం, రవాణా వాహనాలు ఏర్పాటు చేయడం వంటి విషయాల్లో అధికారులు పూర్తిస్థాయిలో రైతులకు సహకారం అందించాలని ఆయన కోరారు. వాతావరణం మార్పుతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, రోడ్ల పక్కన ఎక్కడ చూసినా ధాన్యం రాశులు కనపడుతున్నాయని అధికారులు వెంటనే వాటిని కొనుగోలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైతుల కూడా అధికారులకు సహకారం అందించాలని, చివరి రైతు వరకు ప్రతి ఒక్కరి వద్ద ధాన్యం కొనుగోలు చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా పేర్కొన్నారు.



### రీయింబర్స్ మెంట్ సమస్యలకు సంబంధించి

## హాల్ టిక్కెట్లు నిరాకరించొద్దు

యాజమాన్యాలు విద్యార్థులకు హాల్‌టికెట్లు ఇవ్వకుండా నిరాకరిస్తున్నాయని, తరగతులు, ప్రాక్టికల్స్‌కు హాజరుకాకుండా అడ్డుకుంటున్నారని జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చిందని తెలిపారు.ప్రస్తుత సంవత్సరానికి సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ నేరుగా కాలేజీలకు విడుదల చేయబడుతుందని, అదేవిధంగా గత బకాయిలు కూడా క్రమంగా విడుదల చేస్తుందని, ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిందని కలెక్టర్ తెలిపారు.ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని ఫీజు రీయింబర్స్ మెంట్ సమస్యలకు సంబంధించి ఏ విద్యార్థికి హాల్ టిక్కెట్లు నిరాకరించకూడదని లేదా తరగతులు, ప్రాక్టికల్స్ మొదలైన వాటికి దూరంగా ఉండకూడదని పేర్కొంటూ సంబంధిత అధికారుల అధికార పరిధిలోని అన్ని కళాశాలలకు కఠినమైన ఆదేశాలు జారీ చేయాలని మచిలీపట్నంలో కృష్ణ విశ్వవిద్యాలయం, కాకినాడ జేఎన్టీయూ విశ్వవిద్యాలయం, ఆర్జెడి కాలేజ్ ఎడ్యుకేషన్ రాజమండ్రి, కృష్ణ జిల్లా డీఈవో, కృష్ణాజిల్లా జిల్లా ఒకేషనల్ ఎడ్యుకేషన్ అధికారులందరినీ ఆదేశిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## 25న మీకోసం నిర్వహిస్తాం

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం, నవంబర్ 24, మేజర్ న్యూస్ :** ఈ నెల 25వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలను కోరారు.

# ఇప్పుడు ఒరిగిందేమిటి?







(మొదటిపేజీ తరువాయి)

ఉచిత ఇసుక దక్కడం లేదని ప్రతి ఒక్కరూ నిరుత్సాహం చెందుతున్నారు. ఉచిత ఇసుక పేరుతో దళారులు వందలాదిగా ట్రాక్టర్లతో ఇసుకను తరలించి అక్కడ నుండే లారీల్లో నింపుకొని 20 నుంచి 25 వేల రూపాయలకు అమ్ముకుంటూ ఉచిత ఇసుక పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. దీనిని అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో దీనిపై పలు అనుమానాలు ఉత్పన్నమవుతున్నాయి.

ఇప్పటికైనా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు జోక్యం చేసుకుని అక్రమ ఇసుక రవాణా అడ్డుకుని సామాన్య ప్రజలకు ఇసుకను అందుబాటులో వుండే విధంగా చూడాలని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

## బందరును స్పోర్ట్స్ హబ్‌గా మార్చాలన్నదే నా ధ్యేయం





(మొదటిపేజీ తరువాయి)

4-5 ఎకరాల్లో స్టేడియం నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రస్తుతానికి అందుబాటులో ఉన్న 11 ఎకరాల స్థలంలో అథ్లెటిక్ ట్రాక్, ఫుట్బాల్ కోర్ట్, హాకీ కోర్టు, అవకాశం మేరకు స్విమ్మింగ్ పూల్ కూడా ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నామని వివరించారు. భవిష్యత్తులో మచిలీపట్నం నుంచి ప్రతి క్రీడలో అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు ఉండాలన్నది తన అభిలాష అని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. నాలుగో రోజు జీఈసీ 11 వీఎస్ సూపర్ ఫైటర్స్ మధ్య మొదటి మ్యాచ్ జరగగా సూపర్ ఫైటర్స్ మూడు వికెట్లకు గాను 85 పరుగులు చేశారు. రెండో ఇన్నింగ్స్ వచ్చిన జీఈసీ 11 టీమ్ 3 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. రెండో మ్యాచ్ సింహాచలం వీఎస్ ఆర్ అండ్ ఎల్ ఇంజ నీరింగ్ మధ్య జరిగింది. సింహాచలం టీం 9 వికెట్లు కోల్పోయి 57 పరుగులు చేయగా ఆర్ అండ్ ఎల్ ఇంజనీరింగ్ 51పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది.

## భారతీయ ప్రాచీన వారస్వత విజ్ఞాన సంపద "యోగా"

**ఉయ్యూరు, మేజర్ న్యూస్ :** భారతీయ ప్రాచీన వారస్వత విజ్ఞాన సంపద "యోగా" కేవలం వ్యాయామమే కాక, ఉత్తమ జీవన విధానమని ఉయ్యూరు మున్సిపల్ కమీషనర్ పి.వెంకటేశ్వరరావు అన్నారు. నిష్ణాతులైన గురువులు ద్వారా యోగ నిత్య సాధనవల్ల శారీరక, మానసిక ఆరోగ్యం లభించటంతో పాటు క్రమశిక్షణ జీవితం అలవడుతుందని ఆయన పేర్కొన్నారు.ఉయ్యూరు లో ఆదివారం ఉదయం సాత్విక్ యోగ చారిటబుల్ ట్రస్ట్ సర్వసభ్య సమావేశం స్థానిక లైబ్రరీ రోడ్ లో జరిగింది. శివాలయం మాజీ చైర్మన్ కుటుంబరాజు కార్యాలయం ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు సాత్విక్ యోగా చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ సిహెచ్ వి.వి.కుటుంబరాజు అధ్యక్ష బాధ్యత నిర్వర్తించారు. ముఖ్యఅతిథిగా ఉయ్యూరు మున్సిపల్ కమిషనర్ పి. వెంకటేశ్వరావు హాజరయ్యారు, గౌరవ అతిథులుగా ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మండవ జయదేవ్, విశిష్ట యోగ గురువు, సీనియర్ పాత్రికేయులు దావులూరి రాధాకృష్ణమూర్తి హాజరయ్యారు. సాత్విక్ యోగ ట్రస్ట్ కార్యదర్శి జంపాన శ్రీనివాస్ గౌడ్ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో అతిథులుగా సాత్విక్ యోగా ట్రస్ట్ వ్యవస్థాపకులు, యోగ గురూజీ జి.కృష్ణ, ఉయ్యూరు నగర పంచాయితీ శానిటరీ అధికారి సంతోష్ , యోగ మాస్టర్ బెనర్జీ , సాత్విక్ యోగా ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ పులివర్తి శివ కాళిదాసు, ట్రెజరర్ బెజవాడ లక్ష్మీ నాగభూషణరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉయ్యూరు నాగరాజ కుమార్ , జాయింట్ సెక్రెటరీ పులిపాక శ్రీనివాసరావు లు వేదికపై ఉన్నారు. సాత్విక్ యోగ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## జగ్గీ వాసుదేవ్ గురూజీ సమాజానికి బహుముఖీయ సేవలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జగ్గీ వాసుదేవ్ గురూజీ సమాజానికి బహుముఖీయ సేవలు అందిస్తున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం అవనిగడ్డ ప్రభుత్వ హైస్కూల్ క్రీడా మైదానంలో ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 16వ ఇషా గ్రామోత్సవం సౌత్ ఇండియా లెవెల్ భారీ గ్రామీణ క్రీడా ఉత్సవం రూరల్ ప్రీమియర్ లీగ్ -2024 నిర్వహించారు. ఈ సందర్భంగా వాలీబాల్, త్రోబాల్ పోటీలు జరిగాయి. సాయంత్రం బహుమతి ప్రధానోత్సవ సభకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగిస్తూ.. జగ్గీ వాసుదేవ్ దేశంలో ఆరోగ్యవంతులైన యువతను తీర్చిదిద్దేందుకు కొంతకాలంగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యం అందించే యోగా శిక్షణకు మొదటి ప్రాధాన్యత ఇచ్చే వాసుదేవ్ గురూజీ పర్యావరణ పరిరక్షణ, జీవావరణ సమతుల్యతకు ప్రాధాన్యత ఇచ్చి అనేక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యంగా నదులలో నీటి ప్రవాహం ఆవశ్యకతపై ప్రజలను చైతన్యపరిచే అనేక కార్యక్రమాలు నిర్వహించారన్నారు. అనంతరం ఈ పోటీల్లో వాలీబాల్ విన్నర్ తాళ్లపాలెం జట్టు, రన్నర్ మాట్లం జట్టు, త్రోబాల్ విన్నర్ అశ్వారావుపాలెం బాబా జట్టు, రన్నర్ భావదేవరపల్లి స్వయంశక్తి జట్టు క్రీడాకారులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, సీనియర్ నాయకులు మత్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఇషా ఫౌండేషన్ ప్రతినిధులు భరత్ మోహన్, గన్నే లక్ష్మి, కవిత, నితిన్, ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు నిర్వహించారు.



# యోగ వ్యాయామమే కాదు.. ఉత్తమ జీవన విధానం కూడా..





**పామర్రు నవంబర్ 24 మేజర్ న్యూస్ :** భారతీయ ప్రాచీన వారస్వత విజ్ఞాన సంపద "యోగా" కేవలం వ్యాయామమే కాక, ఉత్తమ జీవన విధానమని ఉయ్యూరు మున్సిపల్ కమీషనర్ పి.వెంకటేశ్వరరావు అన్నారు. నిష్ణాతులైన గురువులు ద్వారా యోగ నిత్య సాధనవల్ల శారీరక, మానసిక ఆరోగ్యం లభించడంతో పాటు జీవితంలో క్రమశిక్షణ అలవడుతుందని ఆయన పేర్కొన్నారు. ఉయ్యూరులో ఆదివారం సాత్విక్ యోగ చారిటబుల్ ట్రస్ట్ సర్వసభ్య సమావేశం స్థానిక శివాలయం మాజీ చైర్మన్, సాత్విక్ యోగా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు సిహెచ్.వి.వి.కుటుంబరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉయ్యూరు మున్సిపల్ కమిషనర్ పి. వెంకటేశ్వరావు హాజరయ్యారు. ఈ సభకు హాజరైన పలువురు యోగ అభ్యాసకులు, గురువులు మాట్లాడుతూ శారీరక మానసిక ఆరోగ్య సంరక్షణ, వ్యక్తుల శక్తిసామర్థ్యం మెరుగుదలకు యోగ ఉపయోగపడుతుందని, యోగాసనాలతో ఆవయవాల పనితీరులో సమతుల్యత లభిస్తుందని. ధ్యానం, ప్రాణాయామం ద్వారా మానసిక ఒత్తిడి తగ్గుతుందని యోగా ప్రాక్టీస్ తో మనోభావాలపై నియంత్రణ కలిగి, పాజిటివ్ అలోచనలను పెంచుతుందన్నారు. అలాగే ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగే యోగా సాధనతో ఆత్మాన్వేషణ కూడా సాధ్యపడుతుందని,యోగా వ్యక్తికి తన శరీరం, మనస్సు, ఆత్మను అనుసంధానం చేయడానికి అవకాశం కల్పిస్తుందని,యోగ క్రియ తో పాజిటివ్ దృక్పథం ఏర్పడి మనిషిలో సహనాన్ని పెంచుతుందన్నారు. ఇది వ్యక్తిగత సంబంధాలను మెరుగుపరుస్తుందని, నిత్య జీవితంలో యోగా ద్వారా మరెన్నో ఉపయోగాలు ఉంటాయని అందరూ యోగా సాధనను జీవితంలో ఒక భాగం చేసుకోవాలని అభిప్రాయపడ్డారు. సాత్విక్ యోగ ట్రస్ట్ కార్యదర్శి జంపాన శ్రీనివాస్ గౌడ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో అతిథులుగా సాత్విక్ యోగా ట్రస్ట్ వ్యవస్థాపకులు, యోగ గురూజీ జి.కృష్ణ, ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మండవ జయదేవ్, విశిష్ట యోగ గురువు, సీనియర్ పాత్రికేయులు దావులూరి రాధాకృష్ణమూర్తి, ఉయ్యూరు నగర పంచాయితీ శానిటరీ అధికారి సంతోష్, యోగ మాస్టర్ బెనర్జీ, సాత్విక్ యోగా ట్రస్ట్ ఉపాధ్యక్షుడు పులివర్తి శివ కాళిదాసు, కోశాధికారి బెజవాడ లక్ష్మీ నాగభూషణరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉయ్యూరు నాగరాజ కుమార్, జాయింట్ సెక్రెటరీ పులిపాక శ్రీనివాసరావు, సాత్విక్ యోగ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### ఎస్ఐ ఉమామహేశ్వరావు

**వత్సవాయి,నవంబర్ 24, మేజర్ న్యూస్ :** సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉంటూనే, డయల్-1930పై అవగాహన కలిగి ఉండాలని మండలంలో చిట్టేల గ్రామ ప్రజలకు ఎస్ఐ ఉమామహేశ్వరావు ఆదివారం అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలకు ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీసుల సాయం పొందాల్సి వస్తే, వెంటనే డయల్-1930కు కాల్ చేయాలని ఆయన అన్నారు. అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్, ఈ మెయిల్, వాట్సప్‌ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్‌సను క్లిక్ చేస్తే, మీ మొబైల్‌లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు, పోక్సో కేసుల పర్యవసానాలు, సీసీ కెమెరాల ఉపయోగాలు, రైతులు భూమిని తాకట్టు పెట్టి రుణాలు తీసుకునే సమయంలో మోసపోకుండా ఉండేందుకు తీసుకోవా ల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

### పల్లె పండుగ పనులపై ఎమ్మెల్యే సమీక్ష



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని సిసి రోడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే మండల బుద్ద ప్రసాద్ అధికారులకు సూచించారు. పల్లె పండుగ నిధులతో నియోజకవర్గంలో 43.95 కిలోమీటర్ల పొడవైన 447 సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టగా ఇప్పటికి 77 రోడ్ల నిర్మాణం పూర్తయినట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. ఆదివారం తమ కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ డీఈఈ పగడాల సురేష్ బాబు, ఉపాధి పథకం ఏపీఎం రవికుమార్ లతో పల్లె పండుగ పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఈ, ఏపీఎం నియోజకవర్గంలో పల్లె పండుగ అభివృద్ధి పనులు జరుగుతున్న తీరు వివరించారు. ఇప్పటికి 77 సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి కాగా, జీ.ఎస్.బీ దశలో 177 రోడ్లు, సీసీ ప్రోగ్రెస్ దశలో తొమ్మిది రోడ్లు ఉన్నట్లు తెలిపారు. మరో 50 రోడ్లు పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మరో 134 సీసీ రోడ్లు గ్రౌండింగ్ చేయాల్సి ఉన్నట్లు డీఈఈ, ఏపీఎం వివరించారు. దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెలాఖరులోపు పని మొదలుపెట్టని రహదారులను రద్దు చేసి వేరే గ్రామాలకు కేటాయించాలని ఆదేశించారు.

# సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహనా కల్పించిన ఎస్ఐ అర్జున్



**పెనుగంచిప్రోలు, నవంబర్ 24, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో సైబర్ నేరాలపై,దొంగతనాలపై ఎస్ఐ అర్జున్ ప్రజల్లో అవగాహనా కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ అరెస్టు వారెంట్ జారీ అయిందని ఎవరైనా భయపెట్టిన, వెంటనే అరెస్టు వారంటూ అమలవుతుందని ఎవరన్నా బెదిరించిన నాన్బెయిలబుల్ కేసు నమోదు అయిందని ఎవరైనా చెప్పిన, లా ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలకు పంపించామని బెదిరించిన, ఇది మీకు చివరి హెచ్చరిక అని చెప్పిన,మీ ఖాతాలో అనుమానస్పద లావాదేవీలు గుర్తించామని చెబుతున్న, మీ ఫోన్ నంబర్ క్రిమినల్ కార్యకలాపాలకు లింక్ అయిందని భయపెట్టిన, విదేశాలకు కొరియర్ ద్వారా పంపుతున్న ల్యాప్టాప్ లు, పాస్పోర్ట్ లు, సిమ్ కార్డులు, మాదకద్రవ్యాలు, వస్తువులు ఎయిర్పోర్ట్లో గుర్తించామని చెబుతున్న, మీరు నిషేధిత కంటెంట్ను యాక్సెస్ చేశాడని బెదిరించిన, మీ లావాదేవీకి సంబంధించిన వ్యక్తిని మీరు వ్యక్తిగతంగా తెలుసు అని అడిగిన, ఈడి లేదా పోలీస్ అని చెప్పి మీకు వీడియో కాల్ చేసి చూపించి భయపెట్టిన, లింక్ లేదా ఈమెయిల్ ద్వారా డబ్బులు పంపాల్సిందిగా ఒత్తిడి చేసిన, ఫైన్ లేదా నాన్బెయిలబుల్ కేస్ పేరుతో ఒత్తిడి తెచ్చి డబ్బులు ట్రాన్స్ఫర్ చేయాలని చెప్పిన, మీరు ఎవరితోనైనా ఫోన్లో మాట్లాడుతున్నారా అని అడిగిన, మీకు బ్యాంకుల్లో ఉన్న ఫిక్స్ డిపాజిట్లు రద్దుచేసి పంపమని భయపెట్టిన, మీకు గల ఆదాయం వనరులు ఒక సంవత్సర కాలానికి లెక్క కట్టి దానిలో సగం డబ్బులు పంపమని బెదిరించిన, ఈ ఖాతాకు గతంలో మీరు ఎప్పుడైనా నగదు చెల్లించారా అని అడిగిన, మీరు ఈ లావాదేవీ చేయకపోతే చట్టపరమైన సమస్యలు ఎదురవుతాయని బెదిరించిన, సిబిఐ,ఈడి, కస్టమ్స్,పోలీస్ వీడియో కాల్ ద్వారా అరెస్టులు మీకు తెలుసా అని అడిగిన, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు.ఇలాంటి ఫోన్ కాల్స్ వస్తే వెంటనే 1930 కాల్ చేసి సమాచారం తెలుపవలసిందిగా స్థానిక ఎస్ఐ అర్జున్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గడ్డి కోయడానికి వెళ్ళి బుడమేరులో పడి ఒక వ్యక్తి మృతి



**నందివాడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కుదరవల్లి గ్రామానికి చెందిన నందమూరి ఇశ్రాయేలు (51) ఆదివారం ఉదయం 10.30 ని.లకు ప్రమాదవశాత్తు బుడమేరులో పడి మృతి చెందాడు. కుటుంబ జీవనం సాగించేందుకు పశువులకు గడ్డి కొసేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారి బుడమేరు కాలువలో పడి నీట మునిగి ప్రాణాలు కోల్పోయాడు. నందమూరి ఇశ్రాయేలుకు ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బుడమేరులో నీటమునిగిన నందమూరి ఇస్రాయేలు మృత దేహాన్ని ఎస్సై శ్రీనివాస్ గుడివాడ ఏరియా హాస్పటల్ తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ముద్దినేని కోటమ్మకు, ఎమ్మెల్యే నివాళులు



**కోడూరు, మేజర్ న్యూస్ :** కృష్ణాపురం జనసేన పార్టీ నాయకులు, కేడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ముద్దినేని చందర్రావు తల్లి కోటమ్మ (92) శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె భౌతిక కాయాన్ని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ సందర్శించి నివాళులు అర్పించి చందర్రావు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. నియోజకవర్గ కూటమి నాయకులు పెద్దసంఖ్యలో తరలివచ్చి నివాళులు అర్పించారు.

## వివాదాలకు గొడవలకు దూరంగా ఉంటాం....



**నందిగామ, నవంబర్ 24, మేజర్ న్యూస్ :**పోలీస్ స్టేషన్ పరిధిలో చెడు నడత కలిగి, వివిధ కేసులలో ఎదుటివారిపై ఇబ్బందులకు గురి చేస్తూ ఉన్న వారందరికీ ఆదివారం నాడు పోలీసు వారు కౌన్సిలింగ్ చేశారు. ఈ క్రమంలో వారందరూ కూడా ఇకపై ఎటువంటి వివాదాలకు పోకుండా మంచిగా ఉంటామని ప్రమాణం చేసినారు. ఈ సందర్భంగా నందిగామ పోలీసు వారు మాట్లాడుతూ నందిగామ టౌన్, మండల పరిధిలో అసాంఘిక కార్యక్రమాలకు తావు లేదని అటువంటి చర్యలు చేసే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా నందిగామ టౌన్ సిఐ వైవిఎల్వి నాయుడు, ఎస్సై అభిమన్యు ఇతర సిబ్బంది కౌన్సెలింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వాకర్స్ కార్తీక వన సమారాధన




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఉదయపు నడక మిత్రమండలి, మహిళా విభాగం ఆధ్వర్యంలో స్థానిక గాంధీ నగర్‌లోని వాకర్స్ భవనంలో ఆదివారం కార్తీక వన సమారాధన జరిగింది. నడక మిత్రమండలి కార్యదర్శి జల్లు మురళీనాథ్-కనకదుర్గ దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతం, కార్తీక దామోదర పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలా త్రిపుర సుందరి నృత్య నికేతన్ విద్యార్థినులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యంశాలు ఆకట్టుకున్నాయి. హౌసీ పోటీలు జరిగాయి. అనంతరం అన్న సమారాధన జరిగింది. నడక మిత్రమండలి అధ్యక్ష కార్యదర్శులు కారుమూరి రాజేంద్రప్రసాద్, జల్లు మురళీనాథ్, వాకర్సు జిల్లా పూర్వ డిప్యూటీ గవర్నర్లు వై జగన్మోహనరావు, పి వెంకటేశ్వర్లు, కోశాధికారి వేదా లక్ష్మీనరసింహం, మహిళా విభాగం అధ్యక్షురాలు బండి వింద్యారేఖ, కాకరపర్తి అన్నపూర్ణ, ఘంటసాల పద్మావతి పర్యవేక్షించారు.

## వేలాదిగా బాబా భక్తులు తరలిరండి



ఏ.కొండూరు, నవంబర్ 24, మేజర్ న్యూస్: మండలంలోని చీమలపాడు ఏ ఏ ఎం టి కే దర్బార్లో ఈనెల 25వ తేదీన జరిగే మహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరిబాబా వారి 88వ జన్మదినోత్సవ వేడుకలకు బాబా భక్తులు వేలాదిగా తరలి రావాలని దర్బార్ పీఠాధిపతి మహమ్మద్ ఖాజా మోహియోద్దీన్ షా తాజ్ ఖాదరి బాబా ఆదివారం తెలిపారు. మాటలతో మహాత్ముల మహత్తును కొలవలేమని అక్షరాలతో ఆధ్యాత్మిక శిఖరాలను అంచనా వేయలేమన్నారు. సూఫీ వ్యక్తిత్వం సమున్నతమైన ఎవరెస్టు గిరి శిఖరమని ఆరున్నర దశాబ్దాలుగా ఈ దర్బార్లో సాగుతున్న అన్నదాన మహ యజ్ఞానికి సాక్షి బాబేబోగ్దాద్ సూఫీ మహాపీఠం అన్నారు. బాబా వారి ఆధ్యాత్మిక వారసులు దర్బార్ ద్వితీయ మహా పీఠాధిపతి సూఫీ మహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ తాజ్ ఖాదరి బాబా వారి దివ్య హస్తాల తో అన్న ప్రసాదం స్వీకరించాలన్నారు. భారతదేశంలో ఉన్న బాబా వారి భక్తులందరూ ఈ జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ జాఫర్ షరీఫ్, విజయనగరం దర్బార్ పీఠాధిపతి మహమ్మద్ ఖలీల్ బాబు, తాజ్ ఖాదర్ బాబు పాల్గొన్నారు.

## కార్తీక వనసమారాధనలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్





జగ్గయ్యపేట, నవంబర్ 24, మేజర్ న్యూస్ : పట్టణంలో బలుసుపాడు రోడ్డులో గ్యాస్ కంపెనీ ప్రక్కన గల అనగా టౌన్షిప్ మామిడి తోటలో జగ్గయ్యపేట ఆర్యవైశ్య యువజన సంఘం, మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జగ్గయ్యపేట నియోజకవర్గ కార్తీక వనసమారాధన కార్యక్రమంలో శాసనసభ్యులు, ఏపీ.పీ.ఏ.సి సభ్యులు, టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ వనసమారాధనా కార్యక్రమంలో ఇటీవలే అవార్డులు అందుకున్న బుస్సా సురేష్, గార్లపాటి చంద్రశేఖర్, తూములూరి ప్రసాద్ ను తాతయ్య ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు పోటీలు జరిగాయి. ఈ పోటీలలో విజేతలను అభినందించి వారికి క్యాష్ ప్రైస్ ను ఎమ్మెల్యే తాతయ్య చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## ఉచితంగా టెస్టులు చేసి మందులు పంపిణీ చేసిన సత్యసాయి సేవా ట్రస్ట్



మచిలీపట్నం మేజర్ న్యూస్ : ఈరోజు కానూరు గ్రామంలో సత్యసాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక హై స్కూల్లో సుమారు రెండు వందల మందికి మందుల పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి కృష్ణాజిల్లా రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని రోగులకు అన్ని రకాల టెస్ట్ లు చేయించి సంబంధిత మందులు పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ట్రస్టు ద్వారా ప్రతినెల చివరి వారంలో రోగులకు అన్ని రకాల టెస్ట్ లు చేసి సంబంధిత మందుల పంపిణి కార్యక్రమం జరుగుతుందని దీని ద్వారా పేదలకు,వైద్య సహాయం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, ప్రసాద్, తదితర సంబంధిత డాక్టర్స్ పాల్గొన్నారు.

# విబో హాస్పటల్ సేవలు మరువలేనివి





మచిలీపట్నం మేజర్ న్యూస్ : విబో హాస్పటల్ డాక్టర్స్ బొబ్బూరి విరజ, డాక్టర్ తడికమళ్ళ విశ్వనాథ్ ల ఆధ్వర్యంలో మచిలీపట్నం 45 డివిజన్ సిడింబి అగ్రహారంలో గల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో, పేద, మధ్యతరగతి ప్రజల కోసం ఉచితంగా జనరల్ సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ వైద్యానికి సంబంధించిన సేవలను అందించి వారికి అవసరమైన ఉచిత మందులను ఆదివారం అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్ ఉచిత మెడికల్ క్యాంపు ను ప్రారంభించి, మీడియాతో మాట్లాడుతూ విజయవాడ వి బొ హాస్పటల్ వారు మచిలీపట్నం పరిసర ప్రాంత ప్రజలకు జనరల్ సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ లపై అవగాహన కలిగించి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలి అనే మంచి ఉద్దేశంతో సుమారు 200 పైబడిన రోగులకు ఉచిత వైద్య సేవలు అందించి, ఉచితంగా మందులు అందజేయడం ఎంతో అభినందించదగిన విషయం అన్నారు. వి బో హాస్పటల్ వారు పేద, మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని విజయవాడ వెళ్లినా కూడా అతి తక్కువ ఖర్చుతో వారికి వైద్యం చేస్తామనడం మంచి విషయం అన్నారు. డాక్టర్ బొబ్బూరి విరజ మీడియాతో మాట్లాడుతూ.బోదకాలు, తెగిన చేతి లేదా కాలి వేళ్ళను తిరిగి అమర్చుట, బట్టతల, జుట్టుకు సంబంధించిన సమస్యలు, మానని గాయాలు, పుండ్లు, పాత గాయాల వలన ఏర్పడిన మచ్చలు, షుగర్ వలన వచ్చే పుండ్లు, అధిక బరువు తగ్గించడం, వరిబీజం, థైరాయిడ్, పిత్తాశయంలో రాళ్లు, వెరికోస్ వైన్స్, హెర్నియా, చెవి, ముక్కు సరి చేయుట ఇలా అనేక రకాల వ్యాధులకు హాస్పటల్ ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ఖర్చుతో ట్రీట్మెంట్ అందించడం జరుగుతుంది అన్నారు.మచిలీపట్నం, పరిసర ప్రాంతాలలో కూడా పేద, మధ్యతరగతి ప్రజల కోసం సర్వీస్ అందించాలి అనే ఉద్దేశంతో ప్రజలకు ప్లాస్టిక్ రి కన్స్ట్రక్షన్, కాస్మోటిక్, ఎయిర్ ట్రాన్స్మెంట్ సర్జరీల సేవలు ప్రజలకు అందుబాటులో ఉంచాలి అనే ఉద్దేశంతో ప్రజలకు అవగాహన కలిగిస్తూ, మచిలీపట్నంలో ఈ ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా ప్రచార కార్యదర్శి, మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45 డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్, వి బో హాస్పటల్ సిబ్బంది, బి. వెంకట్రావు, శివకుమార్, ప్రశాంతి, ప్రభాస్, కుసుమ తదితరులు పాల్గొన్నారు.



## గౌడ సంఘం వన సమారాధనలో గురుమూర్తి


పామర్రు నవంబర్ 24 మేజర్ న్యూస్ : పిడుగురాళ్ల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన, కార్తీక వన సమారాధన కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ గౌడ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల గ్రామ గౌడసంఘం నాయకులు ఎర్రపల్లి ఏడు కొండలు, ఎర్రగాని నరసింహులు, ఎర్రగాని శ్రీనివాసులు, గుంటూరు జిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షులు ఈడే మురళి కృష్ణ తదితరులు గురు మూర్తిని అలాగే కార్పొరేషన్ డైరెక్టర్గా నియమింపబడిన శొంఠి శివరాం ప్రసాద్ లను ఘనంగా సత్కరించి అభినందించారు.

## అయ్యప్ప స్వాముల ఇరుముడిలో నరేష్



పామర్రు నవంబర్ 24 మేజర్ న్యూస్ : పామర్రు మండలం కురుమద్దాలి గ్రామం లోని శివాలయంలో ఆదివారం జరిగిన అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి తాడిశెట్టి నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకున్న అనంతరం వారి పాదాలకు నమస్కరించి అయ్యప్పల ఆశీర్వాదం అందుకున్నారు. ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వాములు తమ దీక్షా యాత్రను విజయవంతంగా ముగించుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో నరేష్ తో పాటు రాపర్ల ఎంపీటీసీ సభ్యులు కూనపరెడ్డి సుబ్బారావు పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

# కొమ్మారెడ్డి స్కూల్లో ఘనంగా కార్తీక వన మహోత్సవం





బంటుమిల్లి మేజర్ న్యూస్ : కొమ్మారెడ్డి స్కూల్ లో ఆదివారం కార్తీక వన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి. సుందరరామ్, రాజు కృష్ణాజిల్లా అధ్యక్షులు ఏ గౌరీ ప్రసాద్ మచిలీపట్నం డివిజన్ అధ్యక్షులు కె.వి.జాన్ వీరితోపాటు దాదాపు 50 మంది ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు, 200 మంది తమ పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు. ఉదయం పూజా కార్యక్రమం అనంతరం పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయులకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించి విజేతలకు అతిథులు చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈసందర్భంగా కొమ్మారెడ్డి స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ కార్తీక మాసంలో జరిగే ఈ వనమహోత్సవం పర్యావరణం, మొక్కలు, చెట్లు యొక్క ప్రాముఖ్యతను మనకు తెలియ చేస్తుందని ప్రకృతి రూపంలో ఉన్న దైవానికి మనము కృతజ్ఞతలు తెలియజేసుకుని ఇలాంటి కార్యక్రమాలలో అందరూ ఒకే చోట కలవడం వల్ల మనుషుల మధ్య పెరుగుతున్న అంతరాలు తగ్గుతాయని తెలియజేశారు. వన మహోత్సవం యొక్క ప్రాధాన్యతను మన పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యతను తెలియజేశారు.

అనంతరం విచ్చేసిన అదుతులకు ఏ.పి.పి.ఎస్.ఎ. ఉపాధ్యాయ ఉపాధ్యాయతర సిబ్బందికి కార్తీక వనమహోత్స వములు భాగంగా అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ కె.ఎస్.వి.జి. శోభ యంగ్ డైరెక్టర్ కొమ్మారెడ్డి చైతన్య, కొమ్మారెడ్డి హరణి స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు ఉపాధ్యాయ ఉపాధ్యాయతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్తీకమాసంలో చేసే వనభోజనాలలో..

# ఆధ్యాత్మిక చింతన మాత్రమే కాదు, ఆరోగ్యం కూడా ఉంటుంది



## బ్రాహ్మణులు ఐక్యతతో ముందుకు వెళుతూ హక్కులు సాధించుకోవాలి..

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కార్తీకమాసం సందర్భంగా బ్రాహ్మణ సేవా సంఘం మచిలీపట్నం వారి ఆధ్వర్యంలో గొడుగు పేట శంకరమఠంలో ఆదివారం కార్తీక దామోదర పూజ, బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం, పిల్లల ఆటపాటలు, మహిళల ముగ్గుల పోటీలు, వివిధ ఆటలు, పాటల పోటీలతో కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్, వేమూరి ఆనంద సూర్య మాట్లాడుతూ బ్రాహ్మణులందరూ ఐక్యతతో ముందుకు వెళుతూ హక్కులు సాధించుకున్నప్పుడే మనకు గుర్తింపు వస్తుంది అన్నారు. బ్రాహ్మణులను ఆర్థిక శక్తివంతులుగా చేసేందుకు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అనేక రకాలుగా సహాయ సహకారాలు అందిస్తోంది అన్నారు. ఆధ్యాత్మికవేత్త బ్రహ్మశ్రీ విష్ణుభట్ల సూర్యనారాయణ శర్మ ఘనపాటి మాట్లాడుతూ కార్తీక మాసంలో చేసే వనభోజనాలు ఆరోగ్యం, ఆనందం మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి అన్నారు. కార్తీక మాసంలో చేసే ఈ వనభోజనాలు ఎంతో ఆధ్యాత్మికత చింతనకు సహకరిస్తాయి అన్నారు. హిందూ ధర్మాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి ల ఆధ్వర్యంలో చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం బ్రాహ్మణులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అన్నారు. మచిలీపట్నంలో బ్రాహ్మణులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉండి, బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేస్తాము అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం ఉపాధ్యక్షుడు, ఏ ఆర్ కె మూర్తి, ప్రధాన కార్యదర్శి, విజయమూరి శివరాం, కోశాధికారి, మోపర్తి సుబ్రమణ్యం, ప్రముఖ వైద్యులు, డాక్టర్. బి. ధన్వంతరి ఆచార్య, బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు, వి ఎస్ ఎస్ ఆర్ శర్మ, పి. వి. ఫణి కుమార్, జమ్ములమడక సేతురామయ్య, కందుకూరి సత్యనారాయణ శర్మ, వాడపల్లి బాలాజీ సువర్ణ కుమార్, బొడ్డపాటి కుటుంబరావు, ఓరుగంటి చలం, ముదిగొండ శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్.ఎస్.ఆర్. సేవలు నిరంతరం కొనసాగాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వివిధ రంగాలలో పనిచేసి మంచి గుర్తింపు పొందిన ఆధ్యాత్మిక సేవకులు, పాత్రికేయుడు, సోషల్ వర్కర్ ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు "బయోగ్రఫీ" ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఆయన సేవలు నిరంతరం కొనసాగాలని మంచిర్యాల రిటైర్డ్ పోలీస్ సూపరింటెండెంట్ గూడూరి సత్యనారాయణ మూర్తి కోరారు. ఆదివారం ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు జన్మదిన వేడుకలు, గాయకులకు సత్కారం, దేవాలయ సేవకులకు సత్కారం, ఎస్.ఎస్.ఆర్. " బయోగ్రఫీ" తాను ఆవిష్కరించడం తదితర కార్యక్రమాలలో పాల్గొనే అవకాశం తనకు రావడం పరమేశ్వరుని అనుగ్రహం అని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఆయన ఎస్.ఎస్.ఆర్. జానకీ లక్ష్మి దంపతులను శాలువాతో సత్కరించారు. ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు "బయోగ్రఫీ" లోని విషయాలను సరిత చదివారు. శంకర మల్లిఖార్జున శర్మ, సంగమేశ్వర శర్మ, నంద కిషోర్, సూర్యనారాయణ, సత్యనారాయణ, నర్మద, పుష్ప, సునీత, తులసీ గోవర్ధనీ, భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్ శర్మ, రాజేశ్వర్, వాసు దేవాచార్యులు, గోవర్ధన్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# తృటిలో తప్పిన పెను ప్రమాదం



**వత్సవాయి, నవంబర్ 24, మేజర్ న్యూస్:** మండలంలోని లింగాల గ్రామ మునేరు వద్ద ఖాళీ సంచులతో వస్తున్న టాటా ఏసీ అదుపుతప్పి రెండు చక్రాలు పైకి లేచిన ఘటన మునేరు బ్రిడ్జిపై చోటు చేసుకుంది. చిల్లకల్లు నుండి తెలంగాణ రాష్ట్రానికి నిత్యం వాహనాలు రాకపోకలు జరుగుతాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో లింగాల బ్రిడ్జి పూర్తిగా దెబ్బతిన్న విషయం విధితమే.జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ చొరవతో రాంకో సిమెంట్స్ వారు తాత్కాలిక మరమ్మత్తులు చేసిన విషయం అందరికీ తెలిసినదే. మరమ్మత్తులు చేసిన వారం నుండి మునేరు బ్రిడ్జి పై రోడ్డు అధ్వానంగా తయారై వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాహన చోదకుల నుండి అప్పట్లో ఆరోపణలు వినిపించాయి. నిత్యం ఆ రోడ్డుపై ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ప్రయాణిస్తున్న రోడ్డు మరమ్మత్తులు చేయించాలి అనే విషయం ఏ ప్రజా ప్రతినిధికి, ఏ అధికారికి పట్టడం లేదు అని ప్రజల నుండి గుసగుసలు వినిపిస్తున్నాయి.ఆళ్లూరుపాడు ఇసుక క్వారీ నుండి అధిక లోడ్ తో వందల సంఖ్యలో టిప్పర్లు ఆ మునేరు బ్రిడ్జి పై రాకపోకలు జరుగుతున్న పట్టించుకునే నాథుడే లేడు అని ప్రజల నుండి వాదనలు వినిపిస్తున్నాయి. అధిక లోడు తో వస్తున్న ఆ ఇసుక టిప్పర్ల వల్ల రోడ్డు గుంతల గుంతలుగా ఉండటంవల్ల ద్విచక్ర వాహన చోదకులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని వాహన చోదకులు వాపోతున్నారు. ప్రాణాలు అరి చేతిలో పెట్టుకొని ప్రయాణం చేయాల్సి వస్తుందని వారు వాపోతున్నారు.ఆదివారం చిల్లకల్లు నుండి బోనకల్లు వైపు ఖాళీ సంచుల లోడ్ తో టాటా ఏసీ మునేరు బ్రిడ్జిపై అదుపు తప్పి రెండు టైర్లు పైకి లేచి ఎలాంటి పెను ప్రమాదం జరగకుండా త్రుటిలో ప్రమాదం తప్పిపోయిందని స్థానికులు చెప్పుకుంటున్నారు. అదుపు తప్పి మునేరులో పడిపోతే ప్రాణ నష్టం జరిగేదని ప్రజలు అనుకుంటున్నారు. బ్రిడ్జిపై ఉన్న రోడ్ గుంతలు గుంతలుగా ఉండటం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మునేరు బ్రిడ్జిపై ఉన్న గుంతలను పూడ్చి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని వాహనదారులు స్థానిక ప్రజా ప్రతినిధి శ్రీరాం రాజగోపాల్ ని కోరుకుంటున్నారు.ప్రజల ప్రాణాలు పోకముందునే ఈ సమస్యను పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే ఈ విషయంపై చొరవ తీసుకోవాలని వారు కోరుకుంటున్నారు.



సీఐటీయూ ఆధ్వర్యంలో..

## 26న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**వత్సవాయి, నవంబర్ 24, మేజర్ న్యూస్ :** నవంబర్ 26న నందిగామ ఆర్డీవో కేంద్రంలో జరిగే ధర్నా ప్రదర్శనలను జయప్రదం చేయాలని మండలంలో మంగొల్లు గ్రామంలో సీఐటీయూ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బి.రాము మాట్లాడుతూ వ్యవసాయ పంటలకు సరైన మద్దతు ధర లేనందున మద్దతు ధరలు కల్పించాలని పలు నివేదికలు చెబుతున్న ఎమ్మెస్ స్వామినాథన్ కమిషన్ ప్రకారం పంటలకు మద్దతు ధర చట్టం తీసుకురావాలని ప్రకృతి వైపరీత్యాలకు వైరస్ కారణంగా పంట నష్టపోతున్న పంటలకు పంటల వాతావరణ బీమాను అమలు చేయాలని రైతులకు వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం హామీ ఉండి ఇప్పించాలని, వేలాదిమంది అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును పటిష్టపరిచే అమలు చేయాలని కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని వీటి పరిష్కారం కోసం జరిగే ధర్నాను జయప్రదం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు కే.పటేల్,పుల్లయ్య, అప్పారావు మున్నా, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌లు పరిశీలించిన ప్రత్యేక అధికారి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి వారి కార్యాలయం నుండి ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా పర్యటించి పర్యవేక్షించుటకు ప్రత్యేక అధికారి నియమించబడినా జి. సిహెచ్. కొండా రెడ్డి శనివారం 81 విజయవాడలో తూర్పు నియోజకవర్గంలో కృష్ణలంకలో గల అమరజీవి పొట్టి శ్రీరాములు నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో గల పోలింగ్ బూత్ లు 145,147 నుండి 155, 179, 180,182 నుండి 187 పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు.

## 26న జరిగే ధర్నాను జయప్రదం చేయండి



**ఏ.కొండూరు, నవంబర్ 24, మేజర్ న్యూస్:** తిరువూరు ఆర్డీవో కార్యాలయం వద్ద ఈనెల 26వ తేదీన ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు, రైతు, కౌలు రైతు సంఘాలనాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు జెట్టి వెంకటేశ్వరరావు, పి ఆనందరావు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను కనీస మద్దతు ధర ప్రకటించాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని అధిక ధరలు అరికట్టాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని ఉపాధి హామీ పథకం ద్వారా కుటుంబానికి రెండు వందల రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కనీస కూలీ రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి రుణాలు ఇవ్వాలని కోరుతూ ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో మండలంలోని రైతులు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



## వేగంగా జరుగుతున్న కాజ్వే రహదారి పనులు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాత ఎడ్లంక కృష్ణా నదిలోని రహదారి కాజ్వే పనులు ముమ్మురంగా సాగుతున్నాయి. ఎన్నారై బొబ్బ గోవర్ధన ఆర్థిక సహకారంతో కృష్ణానది పాయను దాటేందుకు జరుగుతున్న పనులు ముమ్మరం అయ్యాయి. సముద్రపు ఆటుపోట్లకు కట్ట కరిగిపోకుండా మట్టితో కాజు వే నిర్మాణం గోవర్ధన చేపట్టగా ఆదివారం మాజీ జెడ్పిటిసి కొల్లూరు వెంకటేశ్వరరావు యువ నేత కోట సాయి తెలుగుదేశం పార్టీ నేతలు గోవర్ధన్ తో కలిసి పరిశీలించారు.

## రేపు ఎస్బీఐ బ్యాంకు రుణాలపై సమావేశం


**నందిగామ, నవంబర్ 24, మేజర్ న్యూస్ :** పట్టణం లోని క్లాత్ మర్చంట్ అసోసియేషన్ హాల్లో మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు నందిగామ స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్, టౌన్ బ్రాంచ్, రాక్ ఆధ్వర్యంలో రుణాలపై సమావేశం నిర్వహించనున్నట్లు ఎస్ బి ఐ చీఫ్ మేనేజర్ వై సి హెచ్ కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో బిజినెస్ లోన్స్, ముద్ర లోన్స్, పెన్షనర్లకి పెన్షన్ లోన్స్, హౌసింగ్, కార్ లోన్స్ మంజూరు చేసేందుకు ఈ సమావేశంలో పాల్గొని తమ పేర్లను నమోదు చేయించుకోవాలని, ఈ అవకాశాన్ని వ్యాపారులు ఉద్యోగస్తులు వినియోగించుకోవాలని ఎస్బిఐ చీఫ్ మేనేజర్ కృష్ణయ్య తెలిపారు. వివరాలకు 9502613393 నెంబర్ ని సంప్రదించవచ్చని తెలిపారు.

## ఎన్డీఏ కూటమికి ప్రజాధరణ పెరుగుతుంది



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ఎన్.డీ.యే కూటమి ప్రజాదరణ రోజురోజుకు పెరుగుతోందని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ కూటమి అపూర్వ విజయాన్ని స్వంతం చేసుకున్న సందర్భంగా ఆదివారం చల్లపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో సంబరాలు చేసుకున్నారు. జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు వెంకట్రామ్ ముఖ్య అతిథిగా విచ్చేసి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రచారం చేసిన అన్ని నియోజకవర్గాల్లో బీజేపీ కూటమికి అత్యధిక మెజారిటీ విజయాలు లభించాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఆసుపత్రి డైరెక్టర్ తోట కనకదుర్గ, వార్డు సభ్యులు బళ్లా వాసు, జనసేన నాయకులు ఆకుల స్వాభప్రసాద్, అడపా రవి, రావి రాజేశ్వరరావు (రాజు), పసుపులేటి రవికుమార్, యడ్లపల్లి లక్ష్మణ రావు, గోళ్ళ ప్రసాద్, నసీంఖోరీ, రాయవరపు నాంచారయ్య పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామిని దర్శించుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి



**కోడూరు మేజర్ న్యూస్ :** హంసలదీవి సాగర తీరంలో కొలువుదీరిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టు వస్త్రాలతో సత్కరించారు. ఆలయ నిర్మాణ విశిష్టతను వివరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. న్యాయమూర్తి ఎస్ వి ఎన్, బట్టి మాట్లాడుతూ సముద్ర తీరాన ఆహ్లాదకరమైన వాతావరణంలో దేవతలు నిర్మించిన ఆలయాన్ని దర్శించడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నామన్నారు. హైకోర్టు రిజిస్టర్ వి లక్ష్మణరావు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక, మొవ్వ న్యాయమూర్తి రాజన్ ఉదయ ప్రకాష్, అవనిగడ్డ సబ్ కోర్ట్ న్యాయమూర్తి బాబు నాయక్, జే ఎఫ్ సి ఎం న్యాయమూర్తి లంకా గోపీనాథ్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ బి సత్యనారాయణ, అవనిగడ్డ డిఎస్పి మురళీధర్, తాసిల్దార్ శీను నాయక్, సీఐ యువకుమార్, మెరైన్ సీఐ సురేష్ రెడ్డి, ఎస్సై చాణక్య, కార్యదర్శి లీలా ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# కాపు సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



### క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల కార్యక్రమాన్ని ప్రారంభించిన రావి

**నందివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ లీలామహల్ రోడ్డులోని కాపు కళ్యాణ మండపం ప్రాంగణంలో గుడివాడ కాపు సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మెగా వైద్య శిబిరంతో పాటుగా.. నిర్వహించిన క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని ఏపీ ఎస్టబ్యుసి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ ఆదివారం ప్రారంభించారు. వైద్య శిబిరంలో అను హాస్పిటల్ వైద్య నిపుణులు అందిస్తున్న వైద్య సేవలు, మణిపాల్ హాస్పిటల్ వైద్యనిపుణులు అందిస్తున్న క్యాన్సర్ పరీక్షలను కాపు సేవా సమితి పెద్దలతో కలిసి శ్రీకాంత్ తో కలిసి రావి వెంకటేశ్వరావు పరిశీలించారు. సమాజ హితాన్ని కాంక్షిస్తూ పదిమందికి మేలు చేకూర్చేలా మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న కాపు సేవా సమితి సభ్యులను రావి వెంకటేశ్వరరావు అభినందించారు. ఖరీదైన క్యాన్సర్ పరీక్షలు కూడా నిర్వహించడం మంచి కార్యక్రమమని ఆయన అన్నారు. సేవే పరమావధిగా కాపు సేవా సమితి ఆధ్వర్యంలో నిరంతర కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని శ్రీకాంత్ కొనియాడారు. కాపు సేవా సమితి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అల్లూరి వేణు, కాపు సేవా సమితి వ్యవస్థాపకులు పొన్నూరు రామకృష్ణ, అధ్యక్షులు ఎనిఎస్ఎస్వీకే ప్రసాద్, కార్యదర్శి ఆత్మూరి మల్లేశ్వరరావు, సేవా సమితి పెద్దలు సాయన గాంధీ, నున్న పూర్ణ, ఆళ్ల చెన్నకేశవరావు, వెంకట రామారావు, గుడివాడ జనసేన పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన కమిటీ చైర్మన్ సాయన రాజేష్, వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులు, కాపు సేవా సమితి సభ్యులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## కార్తీక మాసం మహోత్సవంలో లక్ష్మీ కుబేర వ్రతం



**నందిగామ, నవంబర్ 24, మేజర్ న్యూస్ :** మండలం పల్లగిరి గట్టుపై వేంచేసిన అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కార్తీక మాస మహోత్సవంలో భాగంగా ఆదివారం లక్ష్మీ కుబేర వ్రత పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు పంచాంగం పవన్ కుమార్ ఆచార్యుల ఆధ్వర్యంలో వైఖానస సాంప్రదాయ పద్ధతిలో లక్ష్మీ కుబేర ఉత్సవమూర్తులకు పూజలు వ్రత పూజలు కన్నుల పండుగ జరిగాయి 300 మంది దంపతులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది.






## ఘనంగా అయ్యప్ప పడిపూజా మహోత్సవం

**చల్లపల్లిమేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలం పాగోలు శివారు మేకావారి పాలెంలో ఆదివారం అయ్యప్ప స్వామి పడిపూజా మహోత్సవం ఘనంగా జరిగింది. గ్రామ ప్రముకులు మేకా దశరథ రామయ్య ఆధ్వర్యంలో పడిపూజా మహోత్సవం ఏర్పాటుచేశారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, టీడీపీ నేత యార్లగడ్డ శ్రీనివాసరావు, గుత్తికొండ వంశీకృష్ణ పాల్గొని పూజలు చేశారు. అయ్యప్ప పడిపూజా, స్వాముల శరణుఘోషతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది.

# టీడీపీ - జనసేన దళితులపై వైసీపీ నాయకుల దాడి





**పామర్రు నవంబర్ 24 మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు, కార్యకర్తల పై వైసీపీ రెడ్డి సామాజిక వర్గం దాడి చేసిన సంఘటన ఆదివారం పామర్రు నియోజకవర్గం పరిధిలోని తోట్లవల్లూరు మండలంలో చోటు చేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం తోట్లవల్లూరు మండలం భద్రిరాజుపాలెంకు చెందిన తెలుగుదేశం నాయకులు గంగానమ్మ గుడి వద్ద మొక్కులు తీసుకునేందుకు రాగా వారితో వైసీపీకి చెందిన నాయకులు వాగ్వివాదానికి దిగారు. పామర్రు నియోజవర్గంలో ఎమ్మెల్యేగా కుమార్ రాజా గెలిస్తే గంగానమ్మకు మొక్కుబడులు తీర్చుకుంటానని భద్రిరాజుపాలెంకు చెందిన వల్లూరు నాగేంద్ర తదితరులు మొక్కుకున్నారు. ఆ మొక్కులు తీర్చుకునేందుకు స్థానిక పార్టీ కార్యకర్తలు జనసేన కార్యకర్తలతో కలిసి వాహనాలపై గంగానమ్మ గుడి వద్దకు రాగా అక్కడ వైసీపీ నాయకులు, కార్యకర్తలు వీరిని అడ్డుకున్నారు. గంగానమ్మ తల్లి గుడి వద్ద కనీసం రెండు నిమిషాలు కూడా వాహనాలు నిలిపేందుకు వీల్లేదంటూ వైసీపీకి చెందిన ఛోటా నాయకులు వీరిని అడ్డుకొని బెదిరించారు. అంతేకాక వీరి ట్రాక్టర్ పై ఉన్న తెలుగుదేశం తోరణాలను చించివేసి వైసీపీ జండాలు పెట్టేందుకు ప్రయత్నించారు. అంతేగాక జనసైనికుడి వద్ద ఉన్న జనసేన పార్టీ జెండా లాక్కుని రోడ్డు పక్కకు విసిరేసారు. దీంతో రెండు వర్గాల నడుమ తీవ్రవాగ్వివాదం జరిగి ఒకరినొకరు తోసుకున్నారు. పోలీసు సిబ్బంది చెప్పినా కూడా వినకుండా వైసీపీకి చెందిన వారు రెచ్చగొట్టే ధోరణిని ప్రదర్శించడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. తెలుగుదేశం పార్టీ అభిమానులుగా, దళితులుగా పుట్టడమే మేము చేసిన పాపమా అంటూ వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఎస్సీ. ఎస్టీ, బీసీ, మైనార్టీ సమస్యలతో పాటు

# రాష్ట్ర సమస్యలపై బహుజన్ సమాజ్ పార్టీ తీవ్ర పోరాటం

## పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ డా పూర్ణచంద్ర రావు

### ప్రజా పోరాటాల్లో తమతో కలిసిరావాలి, తమవంతు పాత్ర పోషించాలని బహుజన లాయర్లకు పిలుపు




**విజయవాడ, మేజర్ న్యూస్ :** ప్రశ్నించే వైఖరి, నిజాలను నిగ్గదీసి అడగగలిగే నైజం న్యాయవాదులకు ప్రత్యేకంగా ఉంటుందని, బహుజన న్యాయవాదులు వీటిని ఆయుధాలుగా మలిచి ప్రజల బాగుకోసం ఉపయోగించాలని, బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్, రిటైర్డ్ డీజీపీ డా జుజ్జవరపు పూర్ణచంద్ర రావు న్యాయవాదులకు పిలుపునిచ్చారు. ఆదివారం బీఎస్పీ ఆధ్వర్యంలో విజయవాడలోని బహుజన లాయర్స్ ఫోరమ్ ను ఉద్దేశించి మాట్లాడుతూ వారు, దేశంలో చట్టబద్ధమైన పాలన లేదని, కేవలం కులపాలన ఉందని వాపోయారు. అటు రాష్ట్ర సమస్యలపై, ఇటు ప్రత్యేకంగా దళితులు, బీసీలు, మైనారిటీల కోసం బహుజన్ సమాజ్ పార్టీ పోరాటాలు తీవ్రతరం చేయబోతోందని, వాటికీ బహుజన లాయర్లు వారివంతు సాయం, మద్దత్తు అందించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ కూడా ఒక న్యాయవాదేనని, ఆ స్ఫూర్తిని అందరం అలవర్చుకోవాలని ఆయన అన్నారు. "యడవల్లిలో గ్రానైట్ కోసం నాటి వైసీపీ సర్కారు దళితుల భూములు లాక్కుంది. బహుజన్ సమాజ్ పార్టీ ఈ భూములు తిరిగి దళితులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నది. అలాగే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, రాష్ట్రంలో ప్రైవేటుపరం అవుతున్న మెడికల్ కాలేజీలు వీటన్నిటిపై పార్టీ ఉద్యమాలు రచించబోతోంది, రానున్న రోజుల్లో బీసీ సమన్వయ కమిటీ పాత్ర మరింత కీలకం కాబోతోంది. ఈ పోరాటాలకు న్యాయవాదుల పాత్ర విశేషంగా బలం చేకూర్చుస్తుంది. కేవలం యడవల్లి భూములు తిరిగి దళితులకు ఇప్పించగలిగితే బీఎస్పీ అధికారంలోకి వచ్చినదానితో సమానం." "రాష్ట్రంలో అందరికీ సంతోషం అని చెప్పే ముఖ్యమంత్రిగారికి, గ్రానైట్ కోసం 416 ఎకరాల యడవల్లి దళితుల భూములు ఆక్రమణకు గురిఅయినప్పుడు, విశాఖ ఉక్కు ప్రైవేటీకన్నా అవుతున్నప్పుడు, మెడికల్ కాలజీలు ప్రైవేటుపరం అయ్యి పేదలకు వైద్య విద్య అందనపుడు, సంతోషం ఎక్కడ, ఎలా కనపడుతోంది? ప్రతి ఇంటిలో పారిశ్రామికవేత్తలను తయారుచేస్తానే చంద్రబాబు యడవల్లి భూములను దళితులకు తిరిగి ఇప్పించి వారినే పారిశ్రామికవేత్తలు ఎందుకు చేయించరు?" ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బీ పరంజ్యోతి, ఇతర పార్టీ ముఖ్యనేతలు, లాయర్లు పాల్గొని ప్రసంగించారు.

## ఉచిత వైద్యశిబిరం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** కీర్తి హాస్పటల్ అధినేత డాక్టర్ సబ్బినేని భవానీప్రసాద్ ఆధ్వర్యం లో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఉదయం 9గంటల నుంచీ మధ్యాహ్నం ఒంటి గంట వరకు 150 మంది షుగరు వ్యాధిగ్రస్తులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. షుగరు వ్యాధికి సంబంధించిన రక్త పరీక్షలు ఉచితంగా చేయటంతోపాటు రోగులకు పలు ఆరోగ్యసంబంధిత సూచనలు చేసారు.

## ఇద్దరు చిన్నారుల మృతి



**గన్నవరం, (బాపులపాడు), నవంబర్ 24, మేజర్ న్యూస్ :** బాపులపాడు మండలంలో ఇద్దరు చిన్నారులు మృతి చెందిన విషయం తెలిసిందే. స్థానికుల వివరాల మేరకు.. ఏ.సీతారాంపురంలో ఇద్దరు చిన్నారులు ఈతకు వెళ్లారు. కాలువలో ఈత కొడుతుండగా లోతు ఎక్కువ ఉండడంతో రెడ్డి అజయ్ (10), కోలా యశ్వంత్ కృష్ణ(10) అనే ఇద్దరు బాలురు మునిగి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. విగత జీవులుగా పడి ఉన్న బాలురుని చూసి చూసి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

## మల్లన్నను దర్శించిన ఆజాద్, సౌజన్య దంపతులు

ఎస్.ఎస్.ఆర్. తో తమకున్న బంధం మరువలేనిది.





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కార్తీక మాసంలో ఆఖరి సోమవారం జరగనున్న వివిధ కార్యక్రమాలు జయప్రదం చేయాలని భక్తులకు ఆధ్యాత్మిక సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు పిలుపునిచ్చారు. హైదరాబాదు నగరంలోని జీడిమెట్ల సవిత్రో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ప్రైవేటు లిమిటెడ్ అధినేత పామర్తి చంద్ర శేఖర్ ఆజాద్, సౌజన్య దంపతులు ఆదివారం సాయంత్రం "జటాఝూటధారి" అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారిని దర్శించుకున్నారు. ఈరోజు 69 వ జన్మదినం వేడుకలు జరుపుకున్న ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులును కలిసి వారు శుభాకాంక్షలు తెలిపారు. ఇదే సందర్భంగా ఎస్.ఎస్.ఆర్. "బయోగ్రఫీ" గురించి మాట్లాడుతూ ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు కుటుంబంతో తమకు వున్న సానిహిత్యాన్ని గురించి వివరించారు. ఆధ్యాత్మిక సేవతో పాటు వివిధ రంగాలలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఎస్.ఎస్.ఆర్. చంద్ర శేఖర్ ఆజాద్ సౌజన్య దంపతులతో తమకు వున్న అనుబంధం గురించి మాట్లాడుతూ ఆధ్యాత్మిక సేవతో పాటు, ఆజాద్ కుటుంబం ప్రజా సేవలో నిమగ్నమై ఒక ప్రత్యేక గుర్తింపు పొందారన్నారు.



# అవనిగడ్డలో ఘనంగా ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రపంచ దేశాలకు చాటిన నందమూరి తారక రామారావు సినీరంగ వజ్రోత్సవ వేడుకలను ఆదివారం స్థానిక వంతెన సెంటర్లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా యువ నాయకులు మండలి వెంకట్రామ్ ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి ఎన్టీఆర్ నటించిన చిత్రాల గురించి, తెలుగు ప్రజల ఆత్మగౌరవం గురించి ఆయన చేసిన పోరాటాల గురించి గుర్తు చేసుకున్నారు. పేదవాడికి కూడు గూడు గుడ్డ కల్పించాలన్న ధ్యేయంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు తీసుకు వచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి వెంకటేశ్వరరావు, తుంగల వెంకట గిరి, దాసినేని శ్రీనివాసరావు, లుక్కా శ్రీనివాసరావు, కటికల బాలాజీ, కొక్కిలిగడ్డ నాగరాజు, మెరుగు సోమిరెడ్డి, కొట్టే విజయ్, సోబిల ఏడుకొండలు, కొల్లూరి వాసు, బచ్చు రమణ, బచ్చు మల్లికార్జునరావు, కంచర్ల ఆనంద్, పులిగడ్డ నాంచారయ్య, చెన్ను గాంధీ, లింగం బాబురావు, యలవర్తి చిన్న, గరికపాటి హరి, దాసినేని సాంబయ్య, కమ్మిలి సుబ్రహ్మణ్యం, ఎలవర్తి మాధవరావు, బోగాది బాలకృష్ణ, కొండవీటి పాండురంగారావు, కొల్లూరి బసవేశ్వర రావు, తదితరులు పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

## రేమల్లె సాంఘీకశాస్త్ర ఉపాధ్యాయుడికి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**హనుమాన్ జంక్షన్, నవంబర్ 24, మేజర్ న్యూస్ :** బాపులపాడు మండలం రేమల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంఘీకశాస్త్ర ఉపాధ్యాయుడు దారపురెడ్డి భాస్కరరావుకు రాష్ట్రసాంఘీక శాస్త్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2024 ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాస నాయుడు, ఆర్జెడి కే విజయభాస్కర్ తదితరులు చేతుల మీదగా విజయనగరంలో హోటల్ లేక్ ప్యాలెస్ లో అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును అందుకున్న ఉపాధ్యాయులు భాస్కరరావును ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు కెవి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కూనటి సురేష్ లు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు సాంఘిక శాస్త్రానికి చేసిన సేవలకు, సామాజిక బాధ్యతలను అనేకం నిర్వహించినందుకు గుర్తింపుగా అవార్డు దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సభ్యులు గుర్రం మురళీమోహన్, విజయనగరం సాంఘిక శాస్త్ర గౌరవ అధ్యక్షులు వై ఎల్లమ్మ నాయుడు, అధ్యక్షులు సుంకరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గురజాడలో రోడ్డు ప్రమాదం.. వ్యక్తి మృతి



**పామర్రు నవంబర్ 24 మేజర్ న్యూస్ :** రోడ్డు దాటుతున్న వ్యక్తిని వేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం పాలైన సంఘటన పమిడిముక్కల మండలం గురజాడలో జరిగింది. సేకరించిన వరాల ప్రకారం గురజాడ గ్రామానికి చెందిన జంపాల సుబ్రహ్మణ్యం(60) కొబ్బరికాయల వ్యాపారం చేస్తుంటాడు. ఆదివారం సాయంత్రం ప్రధాన రహదారి దాటుతుండగా వేగంగా వచ్చిన కారు అతడిని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సుబ్రహ్మణ్యం అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పమిడిముక్కల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహం పై పడి విలపిస్తున్న తీరు పలువురిని కలిచివేసింది.

# కార్తీక వన సమారాధనలతో కళకళలాడిన మామిడి తోటలు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** కార్తీక మన సమారాధనలతో మండలంలోని మామిడి తోటలు కళకళలాడాయి. కార్తీకమాసంలోని చివరి ఆదివారం కావడంతో ఉద్యోగస్తులు, విద్యార్థులు కుటుంబ సమేతంగా లంక భూముల్లోని మామిడి తోటల్లో ఉత్సాహంగా వనభోజనాలు ఏర్పాటు చేసుకున్నారు. చిన్ననాటి స్నేహితులు ఏర్పాటు చేసుకున్న చైల్డ్ హుడ్ గ్రూపు వెల్ఫేర్ సంస్థ నాలుగవ వార్షికోత్సవ కార్తిక వన సమారాధన కార్యక్రమాన్ని పాత ఎడ్లంక కనగాల సత్యం మామిడి తోటలో చైల్డ్ హుడ్ గ్రూపు అధ్యక్షులు మత్తి శ్రీనివాసరావు అధ్యక్షతన ఘనంగా జరుపుకున్నారు. చైల్డ్ హుడ్ గ్రూప్ సభ్యులు సికింద్రాబాద్ మహంకాళి టెంపుల్ ఆలయ అర్చక పండితులు జమ్మలమడక భాస్కర శర్మ నేతృత్వంలో ఉసిరి చెట్టుకు పూజలు చేసి చిన్నారి లోన్య శ్రీ, మహిళామూర్తులచే దీపాలంకరణ చేసి కార్తీక మాస విశిష్టత కార్తిక మాసం లో ఉసిరి చెట్టు యొక్క ప్రాముఖ్యతను వివరించారు.. ముందుగా గ్రూప్ సభ్యులు ప్రత్యేక సమావేశమై రానున్న సంవత్సరంలో గ్రూపు చేపట్టే సేవా కార్యక్రమాలను తెలియజేశారు. నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ దివిసీమ ప్రజల సౌకర్యార్థం అంతిమయాత్ర వాహనము ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కార్యదర్శి దీవి లీలాకృష్ణ ట్రెజరర్ కుందేటి రత్నాకర్, దాకరపు శ్రీనివాసరావు, సింహాద్రి రత్నరావు, పెరికె రాజేష్, స్టార్ రావు యన్ రామ్మోహన్, పసుపులేటి రామ్మోహన్ కమ్మిలి ప్రసాదు, శ్రీనివాసరావు, చైల్డ్ హుడ్ కుటుంబసభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని ఉసిరి చెట్టు క్రింద భోజనాలు చేశారు.



# అదానీ అవినీతి, అక్రమాలకు కొమ్ముకాస్తున్న మోడీ ప్రభుత్వం




**స్త్రీలకు, చిన్నారులకు రక్షణ కల్పించలేని పాలకులెందుకు?**

**పీవోడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అనసూయ**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** అమెరికా న్యాయశాఖ బట్టబయలు చేసిన అదాని అవినీతి, కుంభకోణాలపై సుప్రీంకోర్టు జడ్జిచే సమగ్ర దర్యాప్తు జరిపించాలని, అదాని కంపెనీతో చేసుకున్న ఒప్పందాలన్నింటిని రద్దు చేయాలని మోడీ ప్రభుత్వాన్ని పిఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. అనసూయ డిమాండ్ చేశారు. ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) నగర జనరల్ కౌన్సిల్ ఆదివారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్‌లో జరిగింది. ఈ కౌన్సిల్ కు ముఖ్య వక్తగా హాజరైన అనసూయ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆదాని, అంబానీ వంటి కార్పోరేట్ వ్యక్తుల పాద సేవలో మునిగి తేలుతుందని విమర్శించారు. 2023 జనవరిలో హిండిన్ బర్గ సంస్థ ఆదాని అక్రమాలను బయటపెట్టిందని, అలాగే సెబీ చైర్పర్సన్ మాధవి పురి బుచ్ ఆదాని కంపెనీలతో కుమ్మక్కయిందని తెలియజేసినా మోడీ ప్రభుత్వం నీరెత్తినట్టు వ్యవహరించిందని విమర్శించారు. నేడు అమెరికాలోని న్యాయశాఖ సౌర విద్యుత్ ఒప్పందాలకు సంబంధించి అదాని కంపెనీ గత జగన్ ప్రభుత్వానికి 1750 కోట్లు, ఢిల్లీ అధికారులకు మరో 500 కోట్లు లంచాలు ఇచ్చినట్లు తెలిపిందన్నారు. అదాని అవినీతి, అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని, అదానితో చేసుకున్న అన్ని ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సామ్రాజ్యవాద, బడాబూర్జువా, బడా భూస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని మహిళాలోకానికి అనసూయ పిలుపునిచ్చారు.

పిఓడబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.విజయ మాట్లాడుతూ సామ్రాజ్యవాద, ప్రపంచీకరణ యుగంలో స్త్రీని అంగడి సరుకుగా మార్చారని ఎద్దేవా చేశారు. మహిళలపై, విద్యార్థినిలపై, చిన్నారులపై లైంగిక దాడులు, అత్యాచా రాలు హత్యలు రోజురోజుకి పెరిగిపోతున్నాయని అన్నారు. మోడీ ఏలుబడిలో దేశంలో ప్రతిరోజు 88 మంది మహిళలపై అత్యాచారాలు జరగడం సిగ్గుచేటున్నారు. సామ్రాజ్యవాద విష సంస్కృతి, గంజాయి, మద్యం, డ్రగ్స్ యువతను నాశనం చేస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం మహిళలకు, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజలపై ట్రూ అప్ చార్జీల పేరుతో మోపిన 17 వేల కోట్ల విద్యుత్ భారాలను వెంటనే ఉపసంహరించుకోవాలని, నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలను అరికట్టాలని డిమాండ్ చేశారు వైజాగ్‌లో విద్యార్థినిపై అత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, మహిళా రక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కౌన్సిల్ కు పిఓడబ్ల్యూ నాయకులు ఆసియా అధ్యక్షత వహించారు. పిఓడబ్ల్యూ రాష్ట్ర కోశాధికారి ఎస్.కె. రజియా, ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రామకృష్ణ, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు.గనిరాజు తదితరులు ప్రసంగించారు. అరుణోదయ జి. శ్రీను విప్లవ గేయాలు, మహిళాభ్యుదయ పాటలు ఆలపించారు. ముందుగా మహిళా అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది. అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు. విజయవాడ నగర నూతన కార్యవర్గం ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) విజయవాడ నగర నూతన కార్యవర్గాన్ని 15 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నగర అధ్యక్షులుగా ఆసియా, ఉపాధ్యక్షులుగా షేక్ మస్తాబి, కార్యదర్శిగా షేక్ రమీజా, సహాయ కార్యదర్శిగా అనీల, కోశాధికారిగా షేక్ సాకీప సభ్యులుగా షేక్ మున్ని, వెంకటరత్నం, నాగమణి, పడాల అనూష, ప్రమీల, మార్తమ్మ, కోటేశ్వరమ్మ, సాహిద్ బేగంలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# గ్రామస్తులకు శ్రీవాణి ట్రస్ట్ ద్వారా మంజూరైన చెక్ అందజేత

**వత్సవాయి,నవంబర్ 24, మేజర్ న్యూస్ :** మండలంలో మక్కపేట గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ శ్రీ గంగమ్మ తల్లి దేవస్థానం నిర్మాణం కొరకు మాజీ టీటీడీ సభ్యులు, మాజీ ప్రభుత్వ విప్, ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను కృషితో మంజూరైన శ్రీవాణి ట్రస్ట్ ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానం వారి నుండి ఆరు లక్షల రూపాయలను చెక్కును దేవాలయ అభివృద్ధి కమిటీ వారికి అందించటం జరిగింది. ఈ సందర్భంగా దేవాలయం అభివృద్ధికి సహకరించినందుకు సామినేని ఉదయభానుకి కమిటీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ సత్తి భాస్కరరావు, ట్రెజరర్ భట్టు భాస్కరరావు, కమిటీ సభ్యులు సత్తి వెంకయ్య, ఆళ్ల సత్యనారాయణ, బాదినేని రామారావు, గోళ్ల నానయ్య, కోనంగి సీతారామయ్య, సత్తి బెతోలు, అప్పనబోయిన కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# 69 ఏళ్ళ జీవితంలో ఎన్నో అనుభవాలు, అనుభూతులు





**ఆధ్యాత్మిక సేవకులు, పాత్రికేయుడు ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులు**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తాను చిన్ననాటి నుండి అనేక రంగాలలో పని చేశానని తన అనుభవాలను పాఠంగా స్వీకరిస్తున్నానని ఆధ్యాత్మిక సేవకులు, పాత్రికేయుడు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం హైదరాబాదులోని నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో ఎస్.ఎస్.ఆర్. తన 69 వ జన్మదినాన్ని భక్తుల మధ్య జరుపుకున్నారు. మంచిర్యాల రిటైర్డ్ పోలీస్ సూపరింటెండెంట్ గూడూరి సత్యనారాయణ మూర్తి ఎస్.ఎస్.ఆర్.కు శాలువా కప్పి సత్కరించారు. ఎస్.ఎస్.ఆర్. జానకీ లక్ష్మి దంపతుల ఆశీర్వచనం తీసుకున్నారు. ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు దంపతులకు పండితులు వేద ఆశీర్వచనం అందచేశారు. పలువురు ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఎస్.ఆర్. మాట్లాడుతూ ఇందరు అభిమానుల మధ్య నా జన్మదినం జరుపుకోవడం చాలా సంతోషంగా వుందని గత 9 సంవత్సరాలుగా ఆధ్యాత్మిక సేవలో గడుపుతున్న తనకు స్వామి వారి అనుగ్రహంతో పాటు పలువురు అభిమానులు హృదయంలో చోటు దక్కిందన్నారు. తాను ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు ముందు కొన్ని రంగాలలో పనిచేశానని వాటిలో మంచిని గ్రహించాలని, ప్రతివారు మనదైనందిన కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని, సమాజ సేవాలిటేరించాలని ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్ శర్మ, రిటైర్డ్ పోలీస్ సూపరింటెండెంట్ గూడూరి సత్యనారాయణ మూర్తి, అర్చక స్వాములు శ్రీయుతులు రాజేశ్వర్ స్వామి, గోవిందరాజులు వాసుదేవాచార్యులు, గోవర్ధన్ శాస్త్రి, మహేష్, శంకర మల్లిఖార్జున శర్మ,, ప్రముఖులు చుందూరి నరేష్ దంపతులు, వంశీ రాజశేఖర్ దంపతులు, కొమ్మరాజు వేణు దంపతులు పాల్గొన్నారు.



## సుధాకర్ మహిత పాఠశాలలో లెడ్ కాన్ఫరెన్స్

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** సుధాకర్ మహిత పాఠశాలలో ఎస్.ఎల్.సి స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్‌లో విద్యార్థులు తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు. చైర్మన్ జె.సుధాకర్ రెడ్డి, డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ వరలక్ష్మి, అకాడమిక్ డీన్ డి.సురేష్ కుమార్ రెడ్డి , అకాడమిక్ కోఆర్డినేటర్ ఏ గంగా, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ పట్టాభి సీతారామయ్య 144 వ జయంతి వేడుకలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** భారత స్వాతంత్ర సంగ్రామం కాలంలో అగ్రశ్రేనికి చెందిన జాతీయ నాయకులు, జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్టాభి సీతారామయ్య 144 వ జయంతి సందర్భముగా వారికి నివాళులు అర్పించిన కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కె.చంద్ర శేఖర్, ఆయన మాట్లాడుతూ పట్టాభి 1880 వ సంవత్సరం నవంబర్ 24 జన్మిచ్చినారు. వారు గాంధీ సమకాలికులు భారత స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొన్నారు. 1931 లో జరిగిన రెండవ రౌండ్ టేబుల్ సమావేశంలో గాంధీ హాజరైన సందర్భములో ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర డిమాండును చర్చించాలి అన్ని పట్టాభి సీతారామయ్య, గాంధీకి ప్రతిపాదించారు. పట్టాభి ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి మూడేళ్లు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. అదేవిధముగా జాతీయ కాంగ్రెస్ పార్టీకి జాతీయ అధ్యక్షులుగా రెండు సంవత్సరములు పనిచేసారు. మచిలీపట్నం కేంద్రముగా 1923లో ఆంధ్ర బ్యాంకు స్థాపించినారు. ఆంధ్ర ఇన్సూరెన్స్ కంపెనీ, కృష్ణా జిల్లా కో ఆపరేటివ్ బ్యాంక్ నెలకొల్పిన, వారు 1952 నుండి 1957 వరకు మధ్యప్రదేశ్ గవర్నరుగా పనిచేసినరు నాటి మహనీయుల సేవలు వెలకట్టలేనివి చరిత్రలో వారి సేవలు చెరగనివి అన్ని కె, చంద్రశేఖర్ కొనియాడినారు.

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను**

## సర్కిల్ 1 కార్యాలయం నుండి కమిషనర్ నిర్వహణ



**సర్కిల్ 2, 3, కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరణ**

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలకు పరిష్కార దిశగా నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం సర్కిల్ 1 కార్యాలయం నుండి కమిషనర్ ధ్యాన చంద్ర నిర్వహిస్తున్నట్లు ఆదివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం లాగా సర్కిల్ 1 కార్యాలయంతో పాటు సర్కిల్ 2, సర్కిల్ 3, కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు నిర్వహిస్తున్నరని, ప్రజలు తమ తమ ఫిర్యాదులను తమ దగ్గరలోని కార్యాలయంలో ఫిర్యాదులను దరఖాస్తు చేసుకోగలరని కమిషనర్ కోరారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999